# చిన్నకథ

సూర్యం వుద్యోగంలో చేరిన తర్వాత మొదటి జీతం ఆ సాయంకాలమే అందుకొన్నాడు అది సామాన్యమైన గుమాస్తాగిరి నెలలో అలాంటి ఖర్చుపుడి సంపాదించేదల్లా ఏడు రూపాయలే అయినా అదే మొదటి జీతం అనటంవల్ల తనలో యేదో ప్రత్యేకత వస్తుందనుకోబోయా డతడు

జీతం డబ్బులు చేతిలో పడేసరికి తరంగాల్లాగ అతడి మనస్సునిండా ఆలోచనలు బయలుదేరాయి అతడి జీతం డబ్బైఏడు రూపాయలు మాత్రమే! అయితేనేం సూర్యం లెక్కించుకున్న ఖర్చులు మాత్రం ఏడువందల డబ్బై రూపాయలని

సూర్యం ఆలోచించాడు సౌమ్యంతా యింటివద్ద యిచ్చి వేయబడమా? మ్యు నెల రోజులూ స్వయంగా కష్టపడి సంపాదించిన మొత్తాన్ని యింట్లో దోర్లించడమా? తా నివ్వకపోతే నేం? మరి కుటుంబం జరగిదిం? ఇంతవరకూ, తనమీద యేదో ఆశలు పెట్టుకుని ఉన్న ఆస్తిపాస్తులు నాశనంచేసి బి. ఏ. పరీక్షకు చదివించాడు తండ్రి అదృష్టం వల్ల తాను మొదటి మార్కే నెగ్గాడు మరిటు వంటి పరిస్థితులలో తాను కుటుంబానికి సహాయంచేయటం తన విద్యుక్త ధర్మం కదూ!

మరి తన ఖర్చులకు—ఈ ఆలోచన సూర్యంకు కలగటంలో, ఆలోచన మీద—కొంత మొత్తం యింట్లో యివ్వాలని, మరి కొంత తనవద్ద నుంచుకోవాలనీ అభిప్రాయం ఏర్పడింది అది అంతటితో సమాప్తమవలేదు.

సూర్యం మనస్సులో ఆర్ద్ర భాగం సరళ ప్రవేశించింది అమె యింకా పుటింటనేవుంది. తన కార్యం అయిన తర్వాత ఆమె వింకా తీసుకురాలేదు. సరళను పిలుచుకు వెళదామైంది . ఏదిహేను రోజుల క్రితమే. తాను తప్పక వస్తానని ఆమెకు వాగ్దానం చేశాడు కాని పరిస్థితులు-ముఖ్యంగా చేతిలో సొమ్ములు కుసలక పోటంవల్ల తగ్గిపోవలసి వచ్చింది.

పదిహేను రోజుల క్రితమే, అవసరమయితే ఒకటి రెండు రోజులు వెలవు పడేసి వెళ్ళివుండేవాడు తను; కాని సరళ తనకాలతోటాటు మరో కోర్కెగూడా వెలిబుచ్చింది ఒక విలువైన చీర తెచ్చి పెట్టమంది!

తాను సరే నన్నాడు—ఆ కోర్కెయినా, సరళ తనంతట తాను స్వయంగా కోరలేదు తనకు తానే పడటానికి తీ గోయి తవ్వుకొన్నాడు ఆమె చెప్పిన 'గిలిలో తానున్నప్పుడు "నీకేం కావాలి" అని ప్రశ్నించాడు

"నాకేం కావాలి" అని మొఖమాటం వలక లోసింది సరళ!

"కాదు చెప్పు—ఏమైనా సరే"—తన దగ్గర యేదో దాచుకు మొత్తం ఉన్నట్లుగా బలవంతం చేశాడు సూర్యం!

సరళ అప్పుడు మెత్తబడి చెప్పింది. "ఓ మంచి చీర తెచ్చి పెట్టండి" అని "సరే" నన్నాడు తేలికగా సూర్యం ఉద్రేకంలో పూగిపలాడిన సూర్యం అప్పుడు చీర విలువ గుర్తించలేదు. తాను వుద్యోగస్థుడ నౌతాననే గర్వం (అప్పటి కింకా వుద్యోగం రాలేదు) ఆతడిచేత దూరాలోచన చేయనివ్వలేదు కూడాను.

ఇప్పుడు చేతిలో సొమ్ముంది! సరళమీద ప్రేమకూడా యేర్పడింది

రెండు రోజులు వెలవు వ్రాసి, ఆఫీసు మూయటంతో బయటకు వచ్చేయబోయాడు కాని ఆఫీసరు పిలచి 'ఏమయ్యా వుద్యోగంలో ప్రవేశించి, నెలమీద రెండు రోజులయినా పూర్తి కాలేదు.- అప్పుడే రెండు రోజులు వెలవా! రేపాది వారం ఒకట.. మొత్తం మూడు రోజులు! ఇప్పుడే యిలా వెలవు ఉపయోగించుకుంటుంటే ముందుముందు .." అన్నాడు ...

"ఇది చాలా అవసరం అండి మా అత్త వారింటికి అత్యవసరమైన పనిమీద వెళ్లవలసివస్తున్నది ముందు ముందు వెలవు తీసుకోనేనండి" అన్నాడు సూర్యం.

"సరే"—అన్నాడు ఆఫీసరు.

ఆఫీసరు దగ్గర వెలవు తీసుకొని, బయటకు వచ్చాడు సూర్యం.

బజారులోకిపోయి, నాల్గు షావులూ కంగారుగా తిరిగాడు. ముప్పై రూపాయల మొత్తం వెచ్చించి ఒక తళతళ లాడే చీరతో బయట పడ్డాడు. సరళ కోర్కె తీర్చటం అయింది మరి బయటదేరటానికి కర్తవ్యతరం యేమిటి?

ఏమిటో ఆలోచిస్తూనే, పువ్వులూ, దవనం, లడ్డూలు యేవేవో కొని బస్సు స్టాండులోకి వచ్చాడు ఇంకేముంది అప్పటికే బస్సు వుడాయించింది అదే లాస్టుబస్సు! మరి కొన్ని పరుకులతో యింటికి వెళ్ళటమే గత్యంతరం అయింది!

• • •

ఎన్నడూ రాని మల్లె మొగ్గలూ, లడ్డూలు, యింటికి రావటంతో, చెల్లెళ్ళూ, తమ్ముళ్ళూ, సూర్యాన్ని ఆశ్చర్యంగా చూశారు. ఏలాగో సూర్యం చీర మాత్రం రహస్యంగా దాచకలిగాడు. లడ్డూలు, మల్లె మొగ్గలూ వాళ్ళకు భుక్తమయిపోయాయి. ఒకళ్ళ కోసం తెచ్చిన పువ్వులు మరొకరు వినియోగించుకుంటూంటే చెప్పలేని బాధ సూర్యం అనుభవించాడు

'వాళ్ళాదిపకు తీసు కెదవ మనుకొన్నాడు బావను'—అని తల్లి చెల్లెలితో అంటూంటే, వాళ్ళకన్ను దొంతుకో చివుక్కుమంది తాను మాటలు వినిగూడా యేమీ జవాబు యివ్వలేక పోయాడు.

అయిదారు రూపాయలు దగ్గరుంచుకొని మిగిలినవి తండ్రి చేతిలో పెట్టాడు. "ఎంత?"- తండ్రి ప్రశ్న!

సూర్యం జవాబిచ్చాడు!

"మిగిలింది!"

"ఖర్చయింది"

"బాగుంది"—ఇంత కంటె అయినేం అవలేదు

రాత్రి భోజనాల తర్వాత తల్లి మాత్రం విడిగా సూర్యాన్ని కలుసుకొని కుటుంబ పరిస్థితులు గ్రహించి అవసరం ఖర్చులు తగ్గించుకోవలసిందనీ! మెత్తగా చివాట్లుపెట్టింది

రాత్రి కతడి కెంత ప్రయత్నించినా నిద్రపట్టలేదు ఏమిటో యోచిస్తూ జాగరం చేశాడంతే!

మర్నాడాదివారం ఉదయాన్నే బయలుదేరి అప్పారి ఉరు వెళ్ళాడు సూర్యం!

సూర్యం రాకతో భార్య సరళలో నూతన కాంతి ఏర్పడింది అతనొచ్చిన అరగంటకే రహస్యంగా కలుసుకొంది సూర్యం తాను తెచ్చిన చీర నామెచేతిలో పెట్టాడు

"చాలా బాగుందండీ!"—అమాయకంగా చూస్తూ అంది సరళ సూర్యంలో సంతోషం పెరిగింది—గత రాత్రి సంగతి - అంతటితో అతడు మరచిపోయాడు

"నచ్చిందికదా"

"ఊ!నచ్చేగాని వెలవు పెట్టి వచ్చారా?"—

# బళ్లూ: ఓడలూ

అంటూ అవా విరంగా కళ్ళల్లోకి చూసింది సరళ

"ఆ రెండు రోజులు మాత్రం!"

"అమ్మయ్య!"—సరళ వెళ్ళిపోయింది

మధ్యాహ్నం మూడు గంటల వేళ కాస్త రాగి బద్దకంగా గదిలో మంచంమీద ఎరుండి యేమో ఆలోచిస్తున్నాడు సూర్యం

సరళ తాను కొన్న కొత్తచీర- కట్టుకు కలలాడుతూ యింట్లో తిరుగుకోంది

ఇంతలో 'ఏమేవ్ సరళా పెళ్ళి అయిన తర్వాత బొట్టుగా "మమ్మల్ని మరచి పోయావ్ '—అంటూ ఎవరో లోపలకు వచ్చేశారు అతడి వెనకనే మరెవరో మనుషుల విడ కూడా వచ్చింది .

"ఆ రావే శారదా! చాలా కాలానికి కన్పించావ్" అంటూ ఆహ్వానించింది సరళ ఆ వచ్చినవాళ్ళని, వస్తూనే శారద 'అవునే సరళా నువ్వన్నట్లుగా చాలా కాలానికే కలుసుకొన్నాం రెండు సంవత్సరాల తర్వాత ఇదే కలుసుకోవటం ఈ మధ్యకాలంలో యెంతవద్దామని ప్రయత్నించినా వీలుదొరికి లేగా ఆయనది భార్యతతో నిండిన ఒక పెద్ద ఉద్యోగం ప్రయత్నించటం సంగతటుంచు ఆయన వస్తే మరి అక్కడ చూసేవాళ్ళెవరు

రచన

## ఓగేటి శివరామకృష్ణ

వుండరు వనంతా నిలవుండిపోతుంది అందుకని రావీలులేకపోయింది మొత్తంమీద పోరగా పోరగా, ఏలాగో వదిరోజులు వెలవు పెట్టేలాక్కొచ్చాను అన్నట్లు నీ పెళ్ళికి యేలాగయినా వెద్దామని ప్రయత్నించాను.- కాని మాయదారి భార్యత పెద్ద ఉద్యోగం మరి ప్రయత్నించటం సంగతటుంచు ఆయనవస్తే మరి అక్కడ పనులు చూసే వాళ్లెవరూ ఉండరు వనంతా నిలవ ఉండిపోతుంది అందుకని రా వీలులేకపోయింది .. ఏదో ఉద్యోగం అయితే యేలాగో వెలవుపెట్టి రావచ్చు. ఏమంటావ్ అయినా అదికారి భార్యత అంతా అయినదే చేతిక్రింద ఉండే వది పదిహేనుమంది గుమాస్తాలు వెదవ గుమస్తాలు చూశావూ .. ఆయన వేవళ్లయితే చిన్నల విడిగా గంటలు వేస్తారు ఆ సంగతి మా ఆయనకు తెలుసు అయితే దూరం వెళ్ళిపోయాడునీ-చుట్టాల్ని, స్నేహితుల్ని దూరంచేసుకుంటామా! ఏలాగో వీలు చేసుకుని, యిప్పటికి వీలు కలిగింది అ సరే ..యింతకీ మీ ఆయన యేం చేస్తున్నట్లు!"

—శారద మాటల్లో అహంభావం తొణికిన లాడుతోంది అది సరళ యెన్నడో గుర్తించింది అయితే, సహధ్యాయిని శారదకు యేదోవిధంగా జవాబు చెప్పటంతప్పదు భర్త చేసేపని చెప్పటానికి ఆమెకు సుతరామా యిష్టంలేదు తన భర్త చేస్తున్నది గుమస్తా ఉద్యోగం—శారద భర్త పెద్ద అదికారి అలాంటప్పుడు యెంతో భవిష్యత్తు ఊహించుకొన్న తానిలాంటి హాస్యమికస్థితిలో ఉన్నప్పుడు మంచి భవిష్యత్తు నిర్మించుకొన్న శారదకు యేలాగ జవాబు చెప్ప యిష్టపడుతుంది. కాని, స్నేహితురాలుగా జవాబివ్వటం తప్పదు సరళ అంది "మా ఆయనా గదిలో నిద్రపోతున్నారు!"

శారద వచ్చింది ఊహూ .. ఎంత తెలివి వేటలు సంపాదించావే. అదిగాదే—మీ ఆయన యేం ఉద్యోగం చేస్తున్నారూ?" అని

సరళ వదనం వెలవెలబోయింది అయినా అనటం తప్పలేదు "మేం—మీలాగ అదికార్లంగాపోయేం ఎంతసంగనాచినే నువ్వలా గంటే నే నమ్ముతా నుంటే—నిన్ను గురించి నే నెంతో ఊహించాను మీ ఆయన నెలకు యే వేలు రూపాయలో సంపాదించుతా దనుకొన్నాను "

'బాగుంది—గాలిలో బాగా మేడలుకట్టావ్'- అంది నిట్టూర్చుతూ సరళ!

'ఏ దయవల్ల మేం బాగానే ఉన్నాం. సరేగాని, మీ ఆయన చేస్తున్న ఉద్యోగం ఏమిటో చెప్పకూడూ?'

సరళలో కొంత తెంపరితనం యేర్పడింది! 'మేం వీలాగ గొప్ప ఉద్యోగస్థులం కాం లేవే ఏదో బ్రతుకుతున్నాం'

'ఏం స్థంటుచేస్తున్నావే! ఇంతకీ మీ ఆయన యేం చేస్తున్నట్లు?'

"స్థం లే ముందే! మీలాగ గొప్ప ఉద్యోగస్థులం కామని యిందాకనే చెప్పానుగా గుమాస్తాలం!"

"ఓస్ ఎంతకాలం దాచావే!" నీ తెలివి తేటలింకా యేం తగ్గలేదు ఇంతకూ గుమాస్తానుకట్టుకొన్నావన్నమాట వెదవ గుమాస్తా ఉద్యోగం "—అంటూ హేళనగా ఒక్కసవ్వు నవ్వింది శారద—సూర్యం గదిలో వున్నసంగతి గుర్తించికూడా!

"ఛా ఊరుకో" అని చే పొంజ్జ చేసింది సరళ! శారదతో వచ్చినావిడ, అది శారద గుర్తించి నట్లుచెప్పి 'ఏం జీతం లే! మాలయున దగ్గర కూడా ఎసిచేస్తున్నా, దుగా ఎదిమంది గుమాస్తాలు ఎవళ్ళకూ ఎసిలేదు మాహాయులు మించిన అవా ఎవళ్ళకూ ఎసిలేదు మాహాయులు మించిన అవా నలేకపోయాడు. ఆ యంవుండదు ఇంతకీ గుమస్తాను కట్టుకొన్నావు నన్ను మాట వెదవగుమస్తా ఉద్యోగం నిన్నుగురించి యెంత వూహించాను కొన్నావ్ చివరకు నీ భర్త గుమాస్తా అన్న మాట"—ఈలా శారద యింకా వాగుతూనే వుంది

సరళకు, శారద మాటల్లో కొంత సత్యం కన్పించింది తన్నుగురించి, అంతా తలో విధంగానూ అనుకొన్నమాట నిజమే! కాని చివరకు గుమాస్తాను కట్టుకొంది తన పట్టు సంధ్యలతో పోల్చిచూస్తే—తాను పెండ్లి చేసుకొన్నవ్యక్తి, శారద భర్త వుద్యోగంమీద పెద్ద వుద్యోగం చేయాలివుంది! కానీ—అంతా తన అదృష్టం బి. ఏ పరీక్ష ప్యాసయి, మరో వుద్యోగం యేమీ లభించనట్లు గా, వున్నవూళ్లోనే భర్త గుమాస్తా వుద్యోగానికి యెగబడ్డాడు. ప్రయత్నించితే మంచి హోదాగల వుద్యోగం లభించదూ?

శారద యేమో యింకా అంటూనే వుంది సరళ వింటూనేవుంది అయితే ఆమె మరచిపోయినదయి పోయింది భర్త నెలలోజుల క్రితం స్వీకరించిన గుమాస్తా వుద్యోగం యెందుకూ పనికిరాని వుద్యోగం అన్నతలంపు ఆమెకు కలిగింది.

సూర్యంకు శారదమాటలు అసహ్యాం కల్గించాయి తనకు వుద్యోగానుభవం తక్కువ కాలంకే అయినా, తాను పొందే జీతం, తక్కువే అయినా, తానొకదిగ్గర గుమాస్తా అన్నసంగతి గుర్తున్నా వుద్యోగంమీద అభిమానంమాత్రం అతడికి తగ్గలేదు ఎగా శారద మాటలతో—దానిమీద అభిమానం వెంపొగిందింది ఎవరి వుద్యోగాన్ని వారు గౌరవం చేసుకోవాలనే తలంపుగూడా అతడికి కల్గింది

తన భార్య తెలివైన దైతే తన కనుకూలంగా శారతతో నాధు మాటలాడి నోరు మెత్తనివ్వకుండా చేస్తుందనుకొన్నాడు! చదువు చదివిన తన భార్య జవాబివ్వడానికి సందేహించ దనుకొన్నాడు, కాని ఆమె మూగదేవు డిలాగ నోరు మూసుకొనటంతోటే అతడిలో నిరాశ ప్రవేశించింది అతడి ఆశలు చనలు గూడా వరిపరి విధాల పోయాయి

శారద యింకా అంటూనే ఉంది "ఊహూ ఇంతకీ నీ భర్త గుమాస్తా అన్నమాట—వెదవ గుమాస్తా ఉద్యోగం" సరేలే అయిందిగా ఇంతేం చేస్తావ్! దేవికయినా పెట్టి పుట్టాలనీ అదృష్టముండాలని ఊరికే అంటారా? నీ దయవల్ల మా ఆయనకు రెండు వందల పైచిల్లర జీతం, వందపై చిలుకు టి పీ డి ఎ ఉ—నలుగురు నౌకర్లు, ఓ కారు, పెద్ద బంగాళా—అన్నీ నీ దయవల్ల అమిరాయి ప్రస్తుతానికి నీ దయవల్ల యేమీ లోటు లేదు నీ అదృష్టం ఇలాగుండి నువ్వేం చేస్తావులే"

"రా అమ్మా పోదాం!"—శారదతో వచ్చినావిడ—ఆమె మాటల మధ్య అంది ..

"ఊ సరేలే అన్నట్లు, నేను బయలుదేరి వెళ్ళేటప్పుడు నువ్వు గూడా నాతో రావాలి ఓ వారంరోజు లక్కడ ఉండి వద్దువుగాని ఏం భయం లేదులే"—అంది శారద

"సరేలే—" ఏలాగో సరళ అంది

'సరే అంటే కుదురదు తప్పక రావాలి!'- బలవంతం చేస్తున్నట్లుగా అంది శారద.

"అలాగే లే అంతవరకూ బ్రతికుంటే"—అంది విసుగుదలతో సరళ.

"లేవమ్మా! వచ్చి చాలా సేపయింది! వుళ్ళా రావచ్చు" అంది శారదతో వచ్చినావిడ!

"ఏదవ గొడవ. పీతో బయటదేరి వస్తే యిదే గుండు వచ్చిందాకా ఒక గోల పోయేదాకా ఒక గోల .వస్తానే సరళా మీ అమ్మ యింట్లో వని చూసుకుంటున్నట్లుంది . చెప్పు వెళ్లాలని. మళ్ళీ రేపు వెళ్లుంది వస్తానని."

"అలాగే"—సరళ అంది!

"దాని తీరే-అంత! ఈ నేళ కొత్త తనంగా మాట్లాడుతూంది కనుకనా ఎవళ్ళు నోచుకున్నది వాళ్ళ కన్నుతుంది—దాని మాటలు గుర్తుంచుకు మనస్సు కలవర పెటుకోకమ్మా!" అంది శారదతో వచ్చిన నా విడి వెళ్లుతూ.

ఊ-అంది సరళ పైకిమాత్రం!

వాళ్లు వెళ్ళిపోయారు. సరళన ఆలోచన చేయసాగింది ఆ ఆలోచన సూర్యం చేస్తున్న గుమస్తా ఉద్యోగాన్ని గురించే! ఆతడు చేసే ఉద్యోగంమీద ఆమెకు పూర్తి అయిష్టత ఏర్పడింది పెద్దఉద్యోగం సంగతి అటుంచి శారద అనే వెదవ గుమాస్తా ఉద్యోగం వదిలేయమో మని చెబుదామని, ఎట్టుదల ఎట్టుదామని ఆమె అనుకొంది

సరళ విధంగానే సూర్యం కలవరపడ్డాడు. ఆహంభావంతో అన్న శారద మాటలు అతడ్ని బాధపెట్టినాయి. కాని, ఉద్యోగాభిమానం మూలకంగా శారద మాటలు అతడికి అసహ్యాన్ని కల్గించాయి అతడికి గుమాస్తా ఉద్యోగంమీద మరింత అభిమానం కలిగింది

సరళ రాత్రి దాకతో కల్పిత ఉత్సాహాన్ని వదర్శించలేకపోయాడు సూర్యం. కాని సరళ మాత్రం పూర్వస్థితిలోనే ఉంది. సూర్యమే కదిపాడు. ఇందాకా ఆ వచ్చినావిడ 'ఎవరూ?'- అని.

"నా క్లాసుమేటు చదువుసంధ్యల్లో చాలా పెనుకబడి ఉండేది. అయితేనేం దాని అదృష్టం కలసి వచ్చింది ఇప్పుడు దాని మొగుడి కో పెద్ద ఉద్యోగం"

"అయితే అనవచ్చు! పుట్టిన వాళ్ళంతా ఉద్యోగాలలో ఎగురుకొచ్చారేమిటి! అలా పిచ్చి వాగుడు గొప్పగా వాగుతుంటేమిటి?"—అన్నాడు సూర్యం!

"ఉన్నవాళ్ళకు వుడు తెక్కువ. అంతా నన్నుగురించి ఎంతగానో వూహించారు కాని నా అదృష్టం యీలాగయింది"-సరళ నోరు జారి అనేసింది సూర్యంకు ముచ్చెమటలు పోశాయి!

'అంటే'—ఏలాగో ఆవరిలిగా దతను!

శారద మొగుడూ మీ చదువే చదివాడు కాని, గవర్నమెంటు ఉద్యోగంలోకి యేదో తెప్పలమాత్రం ప్యాసయ్యాడు! దాంతో ఆతడికి అదృష్టం తిరిగింది మీకు మామూలు ఆ ఉద్యోగం దొరికేదాకా నే మరి నీ ముఖమే చూడను"—అని గిరిలోంచి బయటకు వచ్చాడు సూర్యం

సరళకు భయం వేసింది, పరిస్థితి విషమించుతున్నదనే ఆందోళన ఆమెకు పూర్తిగా కల్గింది రాత్రి అంతా నిద్రపోయాడు సూర్యం వీధిలో అటుసుమీదకు పోయి మీద తుంగువాల్చి పడుకొన్నాడు సరళ 'పిచ్చిలోపల ఎముకోకుండా' అని చెప్పింది కాని, సూర్యం వెళ్ళలేదు ఏ లాగో భార్యాభర్తల మధ్య తెల్లవారింది

రెండు రోజులు వెలవు పెట్టి వచ్చిన సూర్యం తెల్లవారుజామునే నిద్రలేచి, చేతి సంచీతో స్వగ్రామం బయలుదేరకోరూంచే- అంత సంగతీ అప్పుడే తెలిసినట్లుగా అత్తమామలు యెదురుగా వచ్చి, చేతిలో సంచీ పుచ్చుకొన్నారు

"ఎక్కడికోయ్ .. తెల్లవారకుండా బయలుదేరావ్!"

"వెళ్ళిపోవాలి ఇంటికి "

"రెండు రోజులు వెలవుపెట్టి వచ్చావట కొందరేమిటి—మాకు ఏమి తెలియనట్లుగా మాట్లాడుతున్నారు, కాని అత్తమాత్రం 'ఏదో కుర్రది, చిలిపిగా యేమో అనివుంటుంది ఆ మాత్రానికి కోపగించుకొంటే యెట్లా అబ్బాయ్!"—అంది

"అది మాత్రం ఏ మంచిది, పెద్ద ఉద్యోగం చేయమంది. గుమాస్తా వుద్యోగం వెదల మంది అంటేగా!"—సరళకు అనుకూలంగా సూర్యం మామ మాట్లాడాడు

'మొగుడూ పెళ్ళాలమధ్య వచ్చే జేదాలు ప్రాయాలు, యేలా వచ్చాయో అలానే సమసిపోతుందాలు! ఈ రోజుల్లో—యీ వయస్సులో చిలిపి మాటలూ, చిలిపి చేష్టలూ చేయకపోతే, మరి పిల్లలు వుట్టాపిలెక్కడ!' కల్పితమైన నవ్వు నవ్వి అంది అత్తగారు

'సంచీ యివ్వండి! నే వెళ్ళిపోవాలి '

'ఏమిటోయ్ అంతకోపం!'

"కోపం గాదు నా గుమాస్తా మొఖం చూడ్డానికి సిగ్గువేస్తున్నప్పుడు, గుమాస్తాగాడి పెళ్లాం అనిపించుకోటానికి బాధపొందుతూన్నప్పుడూ మరి నామొఖం అవసరం యేముంది పెద్ద ఉద్యోగం సంపాదించే దాకా, యీ గుమ్మం యెక్కడంగాని, దాని మొఖం చూడటంగాని జరిపేది లేదు.

'ఏమిటోయ్ అది'- మామ అన్నారు.

'ఏదో చిన్నపిల్ల అన్నమాత్రానికే అంత కోపపడితే యెట్లా గోయ్'—

'పొరపాట్లు ప్రతి వాళ్ళకీ వుంటూనే వుంటాయ్ '

'నే వెళ్ళి తీరాలి "

'పోనీ అవసరవెడుదుగాని'—

'ఇప్పుడే వెళ్ళి తీరాలి!'

'మంచీ చెడ్డా తెలియని జ్ఞానంలో నువ్వున్నావు కంగారుగా మాటలు పడిచేయకు! కొంచెం విదానించు'—

'మీ అమ్మాయి—మాటలన్నీ విదానించే అన్నది యేం?'

'దాని సంగతి వేరు'

"నేను మాత్రం ఏమన్నాను ఈ గుమస్తా వుద్యోగం వదలి పెద్ద దానికోసం ప్రయత్నించ మన్నాను" అంది సరళ బావురుమంటూ యేడుస్తూ అక్కడికి వచ్చి!

"నా కోసం యేమవక్కర్లేదు నే మరి వుండేది లేదు

'పోనీ సంచీగూడా మీరేవుంచుకోండి'—కోపంతో విసురుగా బయటకు వచ్చేశారు సూర్యం!

'ఏమండీ!'అంటూ నెలకూలింది దుఃఖంతో సరళ!

"ఆ తిక్కతిరుగుతుంది! తానే వస్తారు, అంత చదువూ చదివింది గుమస్తా ఉద్యోగం దక్కోకూర్చుని చేసుకోటంకోసమా-మంచి నీతిని చెప్పావ్ సరళా దిగులు పడకు"అని ఓదార్చాడు తండ్రి

'నికేమీ తక్కువేదమ్మా! పెళ్లాం వయిన తర్వాత, రాక ఎక్కడి కెళతాడు ' అన్నది తల్లి కుమార్తెను ఓదార్చుతూ

• • •

రిజిస్టేషన్ పత్రంతో ఆఫీసరు దగ్గర కెళ్ళాడు సూర్యం!

'ఏమయ్యా వెలవు పెట్టి వచ్చేశావ్. అత్తారింటికుంటి ఒక్క రోజయినా లేకుండా!' ఆఫీసరు నవ్వుతూ అన్నాడు

'అవసరం లేదండి—నే వుద్యోగానికి రాజీనామా కూడా యిస్తున్నాను '

"నా కోసం యేమవక్కర్లేదు నే మరి వుండేది లేదు

'పోనీ సంచీగూడా మీరేవుంచుకోండి'—కోపంతో విసురుగా బయటకు వచ్చేశారు సూర్యం!

'ఏమండీ!'అంటూ నెలకూలింది దుఃఖంతో సరళ!

"ఆ తిక్కతిరుగుతుంది! తానే వస్తారు, అంత చదువూ చదివింది గుమస్తా ఉద్యోగం దక్కోకూర్చుని చేసుకోటంకోసమా-మంచి నీతిని చెప్పావ్ సరళా దిగులు పడకు"అని ఓదార్చాడు తండ్రి

'నికేమీ తక్కువేదమ్మా! పెళ్లాం వయిన తర్వాత, రాక ఎక్కడి కెళతాడు ' అన్నది తల్లి కుమార్తెను ఓదార్చుతూ

• • •

రిజిస్టేషన్ పత్రంతో ఆఫీసరు దగ్గర కెళ్ళాడు సూర్యం!

'ఏమయ్యా వెలవు పెట్టి వచ్చేశావ్. అత్తారింటికుంటి ఒక్క రోజయినా లేకుండా!' ఆఫీసరు నవ్వుతూ అన్నాడు

'అవసరం లేదండి—నే వుద్యోగానికి రాజీనామా కూడా యిస్తున్నాను '

'ఆదేమిటి!'—ఆశ్చర్యంగా ప్రశ్నించాడాఫీసరు!



మద్రాసు మ్యూజియంలోని ఒక క్రొత్తరకం ఓడ నమూనా.— బ్యాలు పిల్లలుగాను ప్రత్యేకించి ఏర్పాటుచెయ్యబడుతున్న వస్తు ప్రదర్శనాలలో రెండవది ఆగస్టు 1 వ తేదీన ప్రారంభమైంది. ఈ మాసు లివర్‌పూల్ పబ్లిక్ మ్యూజియంనుండి వినిమయపద్ధతిపై తెప్పించిన "ఫ్లేమ్" అనే ఒక క్రొత్త రకపు ఓడ నమూనా 15 రోజులపాటు ప్రదర్శింపబడుతుంది. ఈ నమూనా 19 వ శతాబ్దం నాటి "ప్రయివేటీర్" రకానికి చెందిన "ఫ్లేమ్" అనే ఒక సాయుధ వాణిజ్య నౌకది

'పెద్ద ఉద్యోగం కోసం'-పిచ్చిగా నవ్వుతూ అన్నాడు సూర్యం

"పెద్ద ఉద్యోగం కోసం—అయితే ప్రస్తుతపు ఉద్యోగం వదులుకోటం దేనికి! మిస్టర్ సూర్యం! నీ వుద్యోగం వదలకోరుకు మంచి వ్యూహ దున్నప్పుడు-రాజీనామా యిచ్చి దానికి పోదువుగాని —

'అది కాదు రాబోయే పెద్ద వుద్యోగం కోసం—ప్రస్తుతపు ఉద్యోగాన్ని వదులుకు తీరాలి.'

'నీ కింత ఆవేశం యెందు కక్కలిగింది? నాకు తెలియదు కాని—యీ జీతం మీద ఆధారపడి—బ్రతుకుదా మనుకొన్న నీకుటుంబం సంగతి మరచిపోయి మాట్లాడుతున్నావ్ అన్నా డాఫీసరు! సూర్యాది కింటి సంగతి గుర్తొచ్చింది, అవును ఇంతవరకూ తాను సహాయపడనేలేదు, ముందు సహాయపడటం తన కర్తవ్యం అనుకొన్నాడు సూర్యం, కాని ఎలిందలేదు

'ఏమయినా సరే' పాపా ఉద్యోగాన్ని వదలి తీరాలి!'

'నిన్ను రిలీవ్ చేయటానికి నాకర్తవ్యతరం లేదు తోటి కులంవాడివని, నే చేయ తగ్గదీ యేమీ లేకపోయినా, అభిమానంతో సలహా నివ్వనా యిస్తున్నాను ఈ వుద్యోగం వేయించుకోటానికి, నువ్వు యెంత ప్రయాస పడ్డావో, ఓ మారు జ్ఞాపకం తెచ్చుకో, ఈవాడు నిన్ను రిలీవ్ చేస్తే వెంటనే మరొకర్ని వేస్తారు అనటానికి, నువ్వు తిరిగి యీ వుద్యోగం కోసం ప్రయత్నించుకోవటానికి దొరకదు అంటువల్ల—అంటువల్ల అభిమానమణిగిపడున్న ఆకోపం మీకు చేస్తున్నఉద్యోగం—బాగోలేదు—'అవిసరళ అనబంతో, ఆమెమీదకు విరుచుకుపడ్డాడు! ఇంతవరకూ ఆమెమీద చూపని ప్రేమ—అభిమానం ఆసూయ లక్షణాలు తావిచ్చింది! ఆ ద్వేషంతోఉండటంవల్ల తనకూ సరళకూమధ్య గల సంబంధాన్నిగూర్చిగాని, మాటలమొక్కమంచి చెడ్డలను గూర్చిగాని, కొంచెం దూరం అయినా ఊహించటం జరగలేదు.

'ఇంతకంటె పెద్ద ఉద్యోగం చేసేవాళ్ళే కట్టుకోక పోయావ్ !'—సూర్యం కోపం పెరిగి పోతూంటే అన్నాడు.

"ఏం మాటలండీ అవి!" సరళ తగ్గుడు స్వరంలో అంది!

"ఏం మాట లేమిటి, గుమస్తాగాడి పెళ్ళాం అని అనిపించుకోనటానికి సిగ్గువేస్తున్నప్పుడు పెద్ద ఉద్యోగం చేసే మొనగాడ్ని కట్టుకోవలసింది!"

'నే పెళ్ళి చేసుకొనే నాటికి మీ చదువు పూర్తవలేదుగా! అప్పుడయితే యేరికోరి మంచి ఉద్యోగం చేసేఆయన్నే పెళ్ళి ఆడియుండేదాన్ని!"-సరళ నవ్వుతూనే అంది కాని సూర్యం శరీరం మాత్రం కంపరం యెత్తిపోయింది!

"ఇప్పుడైతే చెడిపోయిం దేమిటి! చదువు కొన్నవానవ్ ఏ విధాలో ఎదేని ఏ యిష్ట ప్రకారం చేసేయచ్చు!

సరళ మాట్లాడక ఊరకుండటం మంచి దనుకొంది, కాని, ఆమె ఉడుకు రక్తం దాని కంగీకరించలేదు అవసరం అయితే అన్నివస్తాయి—"అంది ఆలోచించకుండా "ఈ మారయినా జాగర్తగా మంచి ఉద్యోగం చేసే భర్తను వెతుక్కో"

"మీ మాటలు నా కర్థమవటం లేదు!"

"ఏ తత్వమూ నాకు బోధపడటంలేదు "

"బాగుంది మీ వయస ఈ మాత్రానికే మీ కంత ఉలు కెందు కండీ? గుమాస్తా గాళ్ళంటే మీ కొచ్చిన్నేళ్ళ అయ్యాలా? వచ్చే ఆదాయం తక్కువ గనుక, సంసారం పోషించటం కష్టం గనుకనూ, నేను గాని, శారద గాని యేమేమో అనటం తటస్థించింది ఈ మాత్రానికే మీ కంతకోపం రావాలా? మీకు గూడా ఓ పెద్ద ఉద్యోగం చెయ్యగూడదూ? ఎవరయినా వద్దన్నారు గనుకనా? అప్పుడు మిమ్మన్నెవరు హేళనచేస్తారు ఈ వుద్యోగం వదలటానికి ప్రయత్నించండి "

"పెద్దఉద్యోగం చేస్తాను . "—హేళనగా నవ్వాడు సూర్యం!

'ప్రయత్నించితే అన్నీ సమకూరుతాయ్' అంది సరళ! "అవును నీ ఆసక్తి ప్రకారం పెద్ద వుద్యోగం కోసం ప్రయత్నం చేస్తాను అందుకోసం ముందుగా ఈ వుద్యోగం కూడా వదులుకోటాను అప్పుడు నీకు సంతోషంగా వుంటుంది"—ఆవేశంతో అన్నాడు సూర్యం

"మీ రసలేది నాకేమీ తెలియటంలేదు"—తగ్గుస్వరంతో అంది సరళ

"నీకు పెద్ద వుద్యోగమేగా కావల్సింది

'పెద్ద ఉద్యోగం కోసం'-పిచ్చిగా నవ్వుతూ అన్నాడు సూర్యం

"పెద్ద ఉద్యోగం కోసం—అయితే ప్రస్తుతపు ఉద్యోగం వదులుకోటం దేనికి! మిస్టర్ సూర్యం! నీ వుద్యోగం వదలకోరుకు మంచి వ్యూహ దున్నప్పుడు-రాజీనామా యిచ్చి దానికి పోదువుగాని —

'అది కాదు రాబోయే పెద్ద వుద్యోగం కోసం—ప్రస్తుతపు ఉద్యోగాన్ని వదులుకు తీరాలి.'

'నీ కింత ఆవేశం యెందు కక్కలిగింది నాకు తెలియదు కాని—యీ జీతం మీద ఆధారపడి—బ్రతుకుదా మనుకొన్న నీకుటుంబం సంగతి మరచిపోయి మాట్లాడుతున్నావ్ అన్నా డాఫీసరు! సూర్యాది కింటి సంగతి గుర్తొచ్చింది, అవును ఇంతవరకూ తాను సహాయపడనేలేదు, ముందు సహాయపడటం తన కర్తవ్యం అనుకొన్నాడు సూర్యం, కాని ఎలిందలేదు

'ఏమయినా సరే' పాపా ఉద్యోగాన్ని వదలి తీరాలి!'

'నిన్ను రిలీవ్ చేయటానికి నాకర్తవ్యతరం లేదు తోటి కులంవాడివని, నే చేయ తగ్గదీ యేమీ లేకపోయినా, అభిమానంతో సలహా నివ్వనా యిస్తున్నాను ఈ వుద్యోగం వేయించుకోటానికి, నువ్వు యెంత ప్రయాస పడ్డావో, ఓ మార

## ఇండియా ఆర్థిక పరిస్థితిలోని లోపం

### ముడిపదార్థాల దిగుమతేనని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 7—"ఇండియా ఆర్థిక పరిస్థితిలో ఒకేఒక లోపం వుంది ఇండియా మొదటినుంచీ తన పరిశ్రమలకోసం ముడి పదార్థాలను దిగుమతిచేసుకునే దేశంగా వుంది అదేలోపం ఈ పరిస్థితి యిప్పుడీ వ్యవహారాన్ని మారుతున్నది" అని నేడు ఇక్కడ జరిగిన మినరల్ ఆయ్యిలజీ రోడ్డు ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఇండియా సహజ వనరుల శాఖామంత్రి మౌలానా ఆజాద్ చెప్పుకొచ్చారు

ముడిపదార్థాల దిగుమతులను తగ్గించుకునే విషయంలో ఖనిజాలను, లోహాలను కూడా దిగుమతి చేసుకోవడం తగ్గించాలని. ఈ రెండు ద్రవ్యాలు మన దేశంలో విశేషంగా వున్నాయని ఆయన పేర్కొన్నారు ఇనుము, బొగ్గు, పెట్రోలు మొదలైనవి మనదేశంలో అపారంగా వున్నాయన్నారు. అణుశక్తి ఉత్పత్తికి కావలసిన పదార్థాలు కూడా మన దగ్గర ఖనిజాలవని, అయితే, గంధకం, వెండి, తగరం, సీసం, టిన్ను, పాదరసం, మొదలైనవాటికోసం ప్రస్తుతం మనం విదేశాలపై ఆధారపడివున్నామని. వీటికోసం మన దేశంలో యెక్కువగా పరిశోధనలు జరగాలని ఆయన పేర్కొన్నారు.

మౌలానా ఆజాద్ ప్రసంగాన్ని డిప్యూటీ మంత్రి శ్రీ మాంఛియ సమావేశంలో చదివారు.

## ఆహార ధాన్యాలధరలు

### పార్లమెంటులో మంత్రి కిద్వాయ్ వివరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 7—ఇండియన్ యూనియన్ మొత్తంమీద ఆహార ధాన్యాల ధరలు ఈ మధ్యనుండకరకాలుగా వుంటున్న సూచనలు కానవచ్చినవని ఆహార మంత్రి శ్రీ కిద్వాయ్ పేదప్రజా ప్రతినిధుల సభలో చెప్పారు. కొన్నిప్రాంతాలలో తరుగుదల, కొన్ని ప్రాంతాలలో పెరుగుదల వున్నదని, ప్రాంతాన్నిబట్టి ధాన్యాన్నిబట్టి కూడా మార్పు కనిపించవచ్చన్నారు.

ఈ నెలలో సామాన్యంగా కొన్ని చోట్ల వస్తుయిలు తక్కువగా వుంటవని, వర్షాలవల్ల రవాణా కార్యక్రమాలకు ఇబ్బంది కలిగి వుంటుందని. ఈ కారణాలవల్లనే ఆహారధాన్యాల ధరలలో హెచ్చు, తగ్గులు కానవస్తున్నవని కూడా అంటూ, దానినివారణకుగాను ప్రభుత్వం కింది చర్యలు తీసుకున్నదని చెప్పారు:—

(1) ఆహారధాన్యాల కంట్రోల్ ఉత్తరువులు అమలు జరపడం, (2) చౌకదిపోలు ప్రారంభించడం. (3) రేషన్ కార్డులు వున్నవారికి హెచ్చుగారేషన్లు ఇవ్వడం, (4) డిపోలలో ధాన్యాల ధరలు తగ్గించడం (5) సబ్సిడీ రేట్లకు తరుగు ప్రాంతాలలో విదేశ గోధుమల వస్తువు (6) దొంగ రవాణాలు, దొంగ విల్వాలు అరికట్టడం. (7) విదేశాలనుంచి దిగుమతి చేసిన గోధుమల ధర తగ్గించడం.

### రాత్రి విమాన టపాసర్వీసు

న్యూఢిల్లీ, ఆగస్టు 7— ఇండియాలోని ఇతర పట్టణాలకు కూడా రాత్రి టపాసర్వీసును ప్రారంభించడాన్నిగురించి ఇండియా ఏర్ లైన్స్ కార్పొరేషన్‌వారు తప్పక ఆలోచించగలరని, అయితే ప్రస్తుతానికి అలాంటి ప్రతిపాదన ఏదీ ఆలోచనలో లేదని వార్తాపత్రిక పాయాల శాఖామంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడు ప్రజాప్రతినిధుల సభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

(5 వ పేజీ తరువాయి)

వ్యామోహంలోపడి మిమ్మల్ని అవమానిస్తుందన్నాను. మీ పుద్యోగాన్ని దూషించాను నాకు తగిన శాస్తిచేశారు మీకోసం అనేక బోట్లు వెతికించాను; కాని దర్శనం దుర్లభమయింది

నాకు బుద్ధివచ్చింది: భర్తచేసే వుద్యోగాన్ని భార్య గౌరవించాలనే తలంపు నాకిప్పుడు కల్గింది నా బొంది, గతించిన కాలాన్ని గూర్చి యోచిస్తూ, యేలా కుళ్ళి, కుళ్ళి యేడుస్తూందో ఆ భగవంతుడికే తెలుసు.

ఇక మీ రెటువంటి వుద్యోగంచేసినా నే అభ్యంతరం చెప్పను. నాకు జ్ఞానం కల్గింది మరేమీ నేను అనను.

మీ దర్శనం అయేవరకూ ...అమరజీవితం అన్నాహారాలుమానియెడురుచూస్తూనే వుంటాను పశ్చాత్తాపంతో యేడుస్తున్న నాకు, మన పాళ్ళకూ దర్శనం యిచ్చి అనందం కల్గించండి,

ఇట్లు,
మీ పాద దాసి,
తందుకూరి సరళ.

• • •

కొద్ది రోజుల క్రితమే, ఒక ఫారమ్‌లో మేనేజరుగా కుదిరిన, తందుకూరి సూర్యం ఆ పత్రికా ప్రకటన చదవి, పక్కున నవ్వుతూ: "ఓస్! పిచ్చి సరళా! ఏ కోసం పెద్ద ఉద్యోగం శత్రువదిలి వంపాలిందావే. మరి విన్ను చావ విస్తానా" అన్నారు.

కుష్ఠు-బొల్లి
చికిత్సగ్యారంటీ×కేట్లాగుచితం
రు1000 ఒబహుమానం
గుణములేదతిబుజువుచేయువారికి
జయరాం&కో బజారు
పసలపూడి
రామచంద్రపురం తాలూకా తూగో జిల్లా

## మునిసిపల్ ఎన్నికలలో సిజాం కాంగ్రెస్ విజయం

### 95 పట్టణాలలో ఎన్నికలు పూర్తికాగా 76 కౌన్సిల్స్‌లో మెజారిటీ

హైదరాబాద్, ఆగస్టు 8—

హైదరాబాద్ సంస్థానంలో ఇంతవరకు 95 టౌన్ కమిటీలకు(మునిసిపల్ కౌన్సిల్స్‌కు ఎన్నికలు జరపగా, 76 కమిటీలలో కాంగ్రెసుకు మెజారిటీవచ్చినట్టు ప్రదేశ్‌కాంగ్రెస్ టౌన్‌కమిటీబోర్డుకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

మరి 37 కమిటీల ఎన్నిక జరుగవలసి వుంది.

కొరిపారిగా పమోజన విమోజనాధికారం ప్రాతిపదికగా జరిగిన ఈ ఎన్నికలలో కాంగ్రెస్, పీపుల్సు డెమొక్రాటిక్ ఫ్రంట్, ప్రజా-సోషలిస్టుపార్టీ, పెసెంట్‌వర్కర్స్‌పార్టీ, విమ్మతాతి సమాఖ్య, ది షిడిజన్స్ ఫ్రంట్, కిసాన్ కమ్‌గార్ పార్టీలును, స్వతంత్రులు పోటీ చేశారు.

30 టౌన్ కమిటీలలో కాంగ్రెస్ అన్ని స్థానాలు సంపాదించింది వీటిలో 20తెలంగాణాలోను, ఎనిమిది మరాఠ్వాడాలోను, రెండు కర్నాటకలోను వున్నాయి.

పీపుల్సు డెమోక్రాటిక్ ఫ్రంట్ తెలంగాణాలో ఒక్క కమిటీలో అన్ని సీట్లను, నాణ్గాంటిలో మెజారిటీని సంపాదించింది, వీటిలో ఒకటి మరాఠ్వాడాలో వుంది.

పెసెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ మరాఠ్వాడాలో ఒక్కకమిటీలో అన్నిస్థానాలలోనూ గెలుపొందింది.

ప్రజా-సోషలిస్టులకు తెలంగాణాలో మూడింట, మరాఠ్వాడాలో రెండింట మెజారిటీ వచ్చింది. సిటిజన్స్ ఫ్రంట్‌కు మరాఠ్వాడాలోని వాలుగు కమిటీలలో మెజారిటీ వచ్చింది

కర్నాటకలో ఒక కమిటీలో స్వతంత్రులు అన్ని స్థానాలకు ఎన్నుకోబడ్డారు మరాఠ్వాడాలోని ఒక కమిటీలో ఏ పార్టీకి కూడా మెజారిటీ లేక పోయింది.

### ప్రెస్ అడ్వైజరీ కమిటీ

హైదరాబాద్ ప్రభుత్వం 18 మందిసభ్యులతో ప్రెస్ అడ్వైజరీ కమిటీని నెలకొల్పింది

ఈ సంఘం పత్రికలకు సంబంధించిన విషయంలో ప్రభుత్వానికి సలహాయిస్తూ, ప్రభుత్వానికీ, పత్రికలవారికీ మధ్యన తటస్థ సంఘం వ్యవహరిస్తుంది.

ప్రభుత్వ ప్రచార కార్యదర్శి దీనికి చైర్మన్‌గా వుంటారు. హోంశాఖ కార్యదర్శి, ప్రచురణశాఖ డైరెక్టర్ ఎక్స్ అఫిషియో చైర్మన్‌గా వుంటారు.

### ఆసియా సోషలిస్టు మహాసభ

హైదరాబాద్ నగరంలో ఈ నెల 10 వ తేదీనుంచి సమావేశం కాగల ఆసియా సోషలిస్టు మహాసభ వీరో సమావేశంలో ఆసియాకు అర్థికవిషయాల మహాసభను సమావేశపరచడం, వలసరాజ్యాల ప్రతికూల సంఘం నెలకొల్పడం ప్రధాన విషయాలు.

ప్రతినిధులు అప్పుడే వస్తున్నారు.

### పెద్ద ఉద్యోగుల కరువుభత్యం ఆపివేత

వెయ్యికిపై ఇండియన్ యూనియన్ నాణేలో జీతంతీసుకునే ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం ఆపివేయడానికి హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించింది. 150 రూపాయల వంతున ఇస్తున్న ఈ కరువుభత్యం సంవత్సరానికి 50 రూపాయల ప్రకారం తగ్గించబడుతుంది.

### రోడ్డు రవాణాశాఖ సమ్మె: ప్రభుత్వం ముందు జాగ్రత

రోడ్డు రవాణా శాఖ కార్మికులు ఈ నెల 10 వ తేదీ నుంచి సమ్మె చేసే ఎత్తులో కొందరితోనన్నా బస్సులు నడపడానికి పోలీసులు, రోడ్డు రవాణా శాఖ అధికారులు ముందుజాగ్రతలుతీసుకుంటున్నారు 60బస్సులు 120 మంది డ్రైవర్లతో పోలీసు బందోబస్తు కింద నడుస్తాయి. అవసరమైతే ప్రభుత్వం మిలిటరీ డ్రైవర్ల సహాయం కూడా తీసుకుంటుందని తెలుస్తున్నది.

కార్మికులు కోరిన బోనస్ విషయం తప్ప తక్కిన వాంఛలన్నీ మధ్యవర్తి పరిష్కారానికి సంబంధాయి గనుక సమ్మె చట్టవిరుద్ధమని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

కార్మికుల ప్రధాన వాంఛలలో ఒక్కటైన బోనస్ సంగతిని మధ్యవర్తి పరిష్కారానికి ప్రభుత్వం పంపనందున ప్రస్తుతం బొంబాయిలో వున్న కార్మిక ప్రతినిధి న్యాయశాస్త్ర నిపుణులతో సంప్రతింపులు జరుపుతున్నారు.

### అఖిలభారత భాషారాష్ట్ర మహాసభ తేదీ మార్పు

అఖిలభారత భాషారాష్ట్ర మహాసభ ద్వితీయ సమావేశం సెప్టెంబర్ 5, 6 తేదీలకు మారుగా 26, 27 తేదీలలో అనంద్‌లో జరుగుతుందని ప్రధానకార్యదర్శి శ్రీ కె. జోధ్ ప్రకటించారు.

### బర్మా పారిశ్రామిక రాయబారవర్గం

ఉన్నతాధికారాలు గల బర్మా పారిశ్రామిక అభివృద్ధి రాయబారవర్గం ఈ నెల 9 వ తేదీన హైదరాబాదు వస్తుంది. దీని సభ్యులు మొత్తం 11 మందిలోను ముగ్గురు మంత్రులున్నారు. ఈ రాయబారవర్గ సభ్యులు వాణిజ్య పారిశ్రామికమండలి ప్రతినిధులతో చర్చిస్తారు పరిశ్రమలను, ఫ్యాక్టరీలను చూస్తారు

శరణార్థులకు అప్పుగా 7,00,000 రూపాయలను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసిందని న్యూ ఢిల్లీ వార

## గుల్బర్గా గజదొంగ అరెస్టు

### సెలూన్‌లో వుండగా

హైదరాబాద్, ఆగస్టు 7—గుల్బర్గా జిల్లా గజదొంగ లాడ్లే వసేలీ జూలై 31 వ తేదీన పోలీసులకు దొరకాడని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది

లాడ్లే వసేలీ కనీసం మూడు హత్యలు 15 పెద్ద దోపిడీలు జరిపి వుంటాడట. పంద మంది పోలీసులు హైదరాబాద్ నుంచి గుల్బర్గా వరకు కొంతకాలంగా విగాలో వుండగా, లాడ్లే వసేలీ విచిత్ర పరిస్థితుల్లో—ఒక సెలూన్‌లో క్షౌరం చేయించుకుంటుండగా పట్టుబడ్డాడు.

అంతకుముందు పోలీసులు లాడ్లే వసేలీ ఇంటిపై దాడిచేసి, ఆయన భార్యను అరెస్టు చేసి, దొంగసొమ్మును, ఆయుధాలను, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు వసేలీపై చార్జిషీటు తయారుచేసే హడావిడిలో వున్నారు.

## ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్

### నిజాంలో ఇండస్ట్రియల్ ట్రస్టు స్థానే త్వరలో నియామకం

సికిందరాబాద్, ఆగస్టు 7—హైదరాబాద్ సంస్థానంలోని పరిశ్రమలకు అర్థిక సహాయం చేయడంకోసం కోటి రూపాయల పెట్టుబడితో హైదరాబాద్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ సెప్టెంబర్ 1 వ తేదీకి నెలకొల్పబడుతుందని. దీనికి హైదరాబాద్ స్టేట్ బ్యాంకి ఉద్యోగి శ్రీ బల్వంత్‌సింగ్ తొలి మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమింపబడుతారని తెలుస్తున్నది.

ఈ కార్పొరేషన్ మూలధనంలో ఇండియా, హైదరాబాద్ ప్రభుత్వాలు చెరి 50 లక్షలు పెట్టుబడి పెడుతాయి.

వాణిజ్య, పరిశ్రమ శాఖ ఈ కార్పొరేషన్ నిబంధన నియామకం, తక్కిన ఏర్పాట్లు చురుకుగా సాగిస్తున్నది.

ఈ కార్పొరేషన్ నియమింపబడగానే సంస్థానంలో ప్రస్తుతం వున్న ఇండస్ట్రియల్ ట్రస్టు వండ్ స్థానే ఆర్థిక శాఖ కింద పని చేయగలదని తెలుస్తున్నది.

### ఆంధ్ర సారస్వతపరిషత్తు విశారద పరీక్షాఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 7—

గత కి జూన్‌నెలో జరిగిన విశారద ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షలో క్రింద పేర్కొన్న సంఖ్యలుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయారు.

ప్రథమశ్రేణి—0

ద్వితీయశ్రేణి.—25 32.

తృతీయశ్రేణి:—7 8 22 23 24 32 46 55 59 60 64 65 68 73 74 78 79 80

ప్రథమవిభాగము—14 19 27 30 35 36 38 44 45 62 68 71 81 84 85.

ద్వితీయవిభాగము —1 15 16 18 27 37 43 51 54 57 66 68 70 86.

తృతీయ విభాగము:- 6 15 17 18 19 20 21 26 35 38 50 58 62 71 81 88 87

ఉత్తరభాగం ప్రథమ శ్రేణిలో ప్రథమురాలు శ్రీ దోర్బల విశ్వనాథశర్మగారు, అనుమతి పత్ర సంఖ్య 27 నిజామాబాద్ కేంద్రము వీరికి శ్రీ నెమ్మాని సుదర్శన శాస్త్రి పారితోషిక మొసగబడుతుంది.

ప్రథమ శ్రేణి 27, ద్వితీయ శ్రేణి 20 తృతీయ శ్రేణి 14 23 24 26 29 30 33 34

ప్రథమ విభాగము:- 1 11 12 13 18 21 22 31. ద్వితీయ విభాగము:- 2 18 తృతీయ విభాగము - 2 4 8 11 22. చతుర్థవిభాగము:- 2 3 4 8 9 11 17 22 28 31 35

## ఇండియా, ఆస్ట్రేలియాలకు ఇతోధిక స్నేహం

### జనరల్ కరియప్ప ప్రణాళిక

సిడ్నీ, ఆగస్టు 8—ఆస్ట్రేలియాలో ఇండియా హైకమిషనర్ జనరల్ కరియప్ప, కెనడా హైకమిషనర్ విలియమ్ ఇర్విన్ నేడు ప్రొత్నల్ నౌకలో ఇక్కడికి వచ్చారు.

వీ రుభయులు నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ, తమ తమ దేశాలమధ్య విద్యాపైన రాకపోకలు స్వేచ్ఛగా జరగాలని అన్నారు

ఇండియా ఆస్ట్రేలియాలమధ్య విద్యార్థుల మార్పిడి కార్యక్రమం విశేషంగా జరగడానికి

(మిగత 6 వ కాలంలో)

## పంచవర్ష ప్రణాళిక నిర్వహణ

### పారిశ్రామిక యజమానులకు ఉద్బోధ

బొంబాయి, ఆగస్టు 8—పంచవర్ష ప్రణాళికను విజయవంతం చెయ్యడానికి ఇతోధికంగా కృషి చెయ్యవలసిందిగా పారిశ్రామిక యజమానులను కోరుతూ నేడు టారిఫ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ బి. వి. నారాయణస్వామి నాయుడు ఉద్బోధించారు.

విదేశ వ్యాపారపు ఇండియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, ఈ ప్రణాళికక్రింద ప్రైవేటు పారిశ్రామిక రంగంలో గత రెండు సంవత్సరాలలోను ఆశించినంత అభివృద్ధి జరగలేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు యజమానులు కలిసి ఈ ప్రణాళిక నిర్వహించవలసి వున్నదని. పూర్వం వున్న ఉత్సాహం పారిశ్రామికులలో ఇప్పుడు కనిపించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు

## పత్తిగింజలనూనె దిగుమతి

### ఇండియా ప్రభుత్వం అనుమతించడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 7—పత్తి గింజల నూనె దిగుమతికి భారత ప్రభుత్వం అనుమతించినట్టు నేడు ప్రకటించబడింది

పత్తి గింజల నూనె దిగుమతి సంకాన్ని అసలు ధరలో నూటికి 43 3/4 వంతులనుండి నూటికి ఐదు వంతులకు తగ్గించడానికి, కొన్ని సందర్భాలలో నూటికి 31¼ వంతున విధించబడుతున్న సుంకాన్ని కొలగించడానికి కూడా భారత ప్రభుత్వం నిర్ణయించింది,

ఇండియా పత్తి సుడించే అమెరికా, ఈజిప్టు, పాకిస్తాన్‌ల వంటి దేశాల నుంచి పత్తి గింజల దిగుమతి చేసుకుంటున్నది

ఆహార పదార్థాలకు వాడే నూనెల సరఫరా పరిమితంగా వున్నందున, వాటి ధరకూడా హెచ్చుగా వున్నందున పత్తిగింజల నూనె దిగుమతికి అనుమతించబడింది.

వనస్పతి ఉత్పత్తిదార్లకు, వనస్పతి దిగుమతి వ్యాపారస్థులకు లైసెన్సులు ఉదారంగా ఇవ్వబడుతాయని ఇండియాప్రభుత్వం వాణిజ్య పరిశ్రమశాఖ నేడొక ప్రకటన చేసింది. ఈ లైసెన్సులు సెప్టెంబర్ 30 వ తేదీవరకే చెల్లుతాయి

కొద్ది మాసాలుగా విపరీతంగా పెరిగిపోయిన వేరుశెనగ నూనె ధరలు ఆగస్టు నెలారంభంనుంచి తగ్గు ముఖం ఎట్టినవని రాజ్‌కోట్ వార్త.

(10 వ పేజీ తరువాయి)

కడుపుకాలుకుంటే సైనిక శిక్షణ యివ్వడం హాస్యాస్పదమని అన్నారు.

శ్రీ భగవతీ జా ఆజాద్ (కాంగ్రెసు బీహార్) తీర్మానాన్ని బలపరచారు శ్రీ వి. హెచ్. వర్డేకర్ (స్వతంత్ర-బొంబాయి) వ్యతిరేకించారు.

రక్షణశాఖ డిప్యూటీమంత్రి శ్రీ సతీశచంద్ర దర్పకు సమాధానమిస్తూ, తీర్మాన ప్రతిపాదకులకు, బలపరచిన ఇతరసభ్యులకు ఉద్దేశాలలో తేడా కన్పిస్తున్న దన్నారు.

యువకులకు ఉత్తమ శీలాన్ని అలవర్చడం ఆరోగ్యవంతులను చేయడమే ముఖ్యమని ప్రతిపాదకులు సూచించగా, యితరులు సైనిక లక్షణాలను పెంపొందించడానికి ప్రాధాన్యం యిస్తున్నారని, ప్రతిపాదకుని ఉద్దేశంపట్ల తమకు పూర్తి సానుభూతి కలదనీ అన్నారు నిర్మాణాత్మకమైన దృక్పథం, క్రమశిక్షణ, కాయకష్టంపై గౌరవం మన యువకులకు కలిగేవిధంగా శిక్షణ యివ్వవలసిన అవసరం కలదనీ, శరీరారోగ్యాన్ని పెంపొందించుకోడానికి సకలసౌకర్యాలు సమకూర్చవలసిన దేనని అన్నారు.

ఇంకా యిలా అన్నారు:

"నేషనల్ కేడెట్ కోర్" క్రింద 82 000 మందికి శిక్షణ యివ్వడానికి ఏటా కోటి 90 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నది దేశంలో 15 సంవత్సరాలు నైబడిన బాలురు 25 లక్షల మంది వున్నారు. వీరందరికి సైనికశిక్షణయిస్తే అరవై డెబ్బై కోట్లు కావలసి వుంటుంది. అప్పుడైనా యన్. సి సి యిచ్చేది పూర్తి సైనిక శిక్షణ కానేకాదు ప్రాథమిక శిక్షణ మాత్రమే.

"ఇటీవలి జనాభా లెక్కల మేరకు 13-26 సంవత్సరాల వయస్సు మధ్య గల వారు 9 కోట్ల 50 లక్షల మంది వున్నారు వీరందరికీ సైనిక శిక్షణ యివ్వాలంటే మొత్తం ప్రభుత్వ దాయం చాలదు. ఇంతేకాక శిక్షణకు అవసరమైన సాధన సంపత్తిలభించడం కూడా దుస్తరమే.

"అయితే యిప్పుడు దేశంలో యువకుల ఆరోగ్యం క్రమశిక్షణ అభివృద్ధి చేయడానికి మార్గం ఆలోచించవలసిందే డబ్బు యిబ్బంది కారణంగా యన్. సి సి శిక్షణను విస్తృతం చేయడం సాధ్యంకాలేదు కాని 'ఆర్మీలో రేడెట్ కోర్' అనే కొత్త స్కీమును అమలు పరచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది దీనివల్లకింద పారశాస్త్రం, ప్రథమ చికిత్స, సాంఘికశాస్త్రం, కాయకష్టం బోధించడం తాయి శరీర వ్యాయామం, డ్రిల్లు మున్నగు వాటిలోకూడా శిక్షణ యివ్వబడుతుంది

ఈ శిక్షణను క్రమంగా మరికొంత అభివృద్ధి చేయాలనికూడా వుంది సభ్యులు సూచనలను ప్రభుత్వం సంతోషంగా స్వీకరిస్తుంది ఒక్క ఆయుధాల ప్రయోగం మినహా సైనికులకు యిచ్చే శిక్షణ అంతా యిందులోవుంది ఈ శిక్షణవల్ల విద్యార్థుల శీల సంపదలు, క్రమశిక్షణ తప్పక అభివృద్ధి చెందగలదు. ఇంటర్ విద్యార్థులకు నిర్బంధంగా 'ఆర్మీలో రేడెట్ కోర్' శిక్షణ యివ్వడానికి బలోడా విశ్వ విద్యాలయం నిశ్చయించింది"

డిప్యూటీ మంత్రి ఉపన్యాసం పూర్తి కాకుండా సమావేశం వాయిదాపడింది

## కాశ్మీర్ మంత్రివర్గంలో అతి తీవ్ర విభేదాలు

### ప్రధాని అనతి ప్రకారం రాజీనామా పెట్టడానికి కొందరు మంత్రుల నిరాకృతి

శ్రీనగర్, ఆగస్టు 7—

కాశ్మీర్ మంత్రివర్గంలో ఏర్పడిన విభేదాలు నేడు పరాకాష్ఠ చెందాయని, ప్రధాని షేక్ అబ్దుల్లా తన మంత్రివర్గంలోని కొందరిని రాజీనామా యివ్వాలని ఆనతివ్వగా, మంత్రులు రాజీనామా యివ్వడానికి నిరాకరించారని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది,

విభేదాలు దేశాన్ని ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక సమస్యలపై ఏర్పడ్డాయని తెలుస్తున్నది.

ఈ క్లిష్టపరిస్థితిలో తమ దేశ ప్రజల క్షేమం దృష్ట్యా రాజీనామా ఇవ్వడం తగదని విశ్వసిస్తున్నాము గనుక, తాము తమ పదవులకు రాజీనామా యివ్వబోమని మంత్రులు తెలిపారట కూడా.

## కాశ్మీర్ లోయ ప్రజలలో అశాంతి

### ఇండియా సంబంధం మార్పుకు ప్రజల ప్రాతికూల్యం

కాశ్మీర్ జాతీయ మహాసభ వార్షిక సమావేశం తెలిగేట్ల ఎన్నిక వాయిదా వేయడంవల్ల కాశ్మీర్‌లోయ ప్రజలలో అశాంతి, ఊహాపోహాలు బయలుదేరుతున్నయని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా రాజకీయ విలేకరి తెలుపుతున్నారు.

ఇంతవరకు పరిష్కారం కాని కొన్ని రాజకీయ సమస్యల విషయమై జాతీయ మహాసభ అధ్యక్షుడు షేక్‌అబ్దుల్లా గడచిన మే నెల మధ్యన చేసిన మార్పువల్ల ఏర్పడిన గందరగోళంవల్ల నైతేనేమి, కాశ్మీర్ జాతీయ మహాసభలో తనకున్న ఎట్టు తప్పిపోతుందని షేక్‌అబ్దుల్లా భయపడుతున్నందువల్ల నైతేనేమి తెలిగేట్ల ఎన్నిక వాయిదావేయబడిందని భావింపబడుతున్నది.

అర్థిక దుస్థితి మాత్రమేకాక, అబ్దుల్లా కాశ్మీర్ భవిష్యత్తు విషయమై అవలంబించే మారిన వైఖరికూడా అబ్దుల్లా అనుయాయులు అనుకోని పరిణామాలకు దారితీశాయి.

కాశ్మీర్ లోయలో జరిగిన జాతీయ మహాసభ ప్రాథమిక ఎన్నికల ఫలితాలు ఇప్పటి నాయకత్వానికి ప్రతికూలమయాయి అబ్దుల్లా వైఖరి మార్పును ప్రచారం చేయడంలో ఆయనకు ఉద్విభుజంగావున్న మీర్జా ఆఫ్జల్‌బేగ్ స్థానపరమయిన అగంతాంగ్ జిల్లాలో నాయకత్వం దెబ్బతినడం ఈ సందర్భంలో పుదాహరణగా తీసుకోవచ్చు మొత్తం 23 ప్రైమరీ కమిటీలలో 16 ఇప్పటి నాయకత్వాన్ని విమర్శిస్తున్నవారికి దక్కాయి ఈ మార్పు కాశ్మీర్ రాజకీయ కేంద్రమైన శ్రీనగర్‌లో ఎక్కువగా కనిపిస్తున్నది ఇక్కడ వున్న పరిస్థితిలో మార్పు తగదనే వారు సూటికి 90 స్థానాలను గెలుచుకున్నారు ఈ ప్రైమరీ ఎన్నికలో పెద్ద రాజకీయ సమస్యలకేమీ సంబంధంలేదనే అంటున్నారు జాతీయ మహాసభ నియమావళి ప్రకారం ప్రైమరీ ఎన్నికలు జరిగిన తర్వాత, వాటి దెలిగేట్లను ఎన్నుకుంటారు. దెలిగేట్లు జాతీయ మహాసభ అధ్యక్షుని ఎన్నుకుంటారు.

### కార్యవర్గం వైఖరి

ఇటీవలి రాజకీయ పరిణామాలు, షేక్ అబ్దుల్లా నూతననుయాయులు, జాతీయ మహాసభ ఆమోదాన్ని పొందకపోవడం సంభవంకాదనే నిజానికి జాతీయమహాసభ కార్యవర్గం షేక్ అబ్దుల్లాను తన నిర్ణయాన్ని అనుసరించడానికి నిరాకరించింది ఎలాఅయినా, ఎవరైనా అనుమానాస్పదంగా వున్న ఎన్నికల ఫలితాలను తమకు అనుకూలంగా చేసుకోవడానికి ప్రజలను రెచ్చగొట్టి, అసలే కల్లోలితంగా వున్న వారి మనస్సులను మరింత కల్లోలితం చేయదగినంత ప్రమాదకరంగా మాత్రం పరిస్థితి వుండనవచ్చు.

జాతీయమహాసభ మనుషులేగాక ఒక సత్యంలో లేదనిమాత్రం నిరీక్షకులు అంటున్నారు షేక్ అబ్దుల్లా మహానాయకుడనడం నిస్సందేహం. ఇతరవరకు జాతీయమహాసభ సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొన్నదనడం కూడా నిర్వివాదమే. కాని, ఇప్పుడు ముందులాగ లేదనిమాత్రం పరిశీలకులు అంటున్నారు ప్రజలు గడచిన రెండు దశాబ్దాలలోను షేక్ అబ్దుల్లా చెప్పినట్టు వోటుచేసేవారు. నేడు వారు అనుమానించడం మాత్రమేకాక, ప్రశ్నలుకూడా వేస్తున్నారు. షేక్ అబ్దుల్లా జాతీయ మహాసభ అధ్యక్షుడుగాను, ప్రజానాయకుడుగా వున్నప్పుడు పార్టీవ్యవహారాలను ఆయన నమ్మిన అనుయాయులు చక్కబెడ్తే వారు ఆయన స్వయంగా త్యాగం కలిగించుకొనేవారుకాదు ఇటీవల పరిస్థితి తారుమారయింది లోగడ క్రమశిక్షణ దృష్ట్యా పార్టీ ఎన్నికలకు నిలబడకూడదని బహిష్కరించబడిన కొంతమందికి షేక్ అబ్దుల్లా క్రమశిక్షణ రద్దుచేయడాన్ని పార్టీ కార్యకర్తలు కొందరు నిరసిస్తున్నారు.

ఎన్నికలలో తన అనుయాయుల విజయం సంశయాస్పదంగా వుండడం, తన నూతన వైఖరిని పార్టీ ఆమోదించడం సంభవంకాదనే అనుమానం వుండడం లెగిలేట్ల ఎన్నికను అబ్దుల్లా వాయిదా వేయడానికి ప్రధాన కారణాలని అబ్దుల్లాను విమర్శిస్తున్నవా రంటున్నారు

### విదేశాల పలుకుబడి

మంత్రివర్గంలో తీవ్రవిభేదాలు ఏర్పడ్డాయని నాయకుడు అబ్దుల్లా కార్యవర్గంలో కూడా మైనారిటీలో వున్నారని అందరికి తెలిసిన రహస్యం నిజానికి శ్రీనగర్‌లో నేడు అందరూ అన్నారు.

ఇదేమాటే చెబుకుంటున్నారు. కాశ్మీర్ రాజ్యాంగ సభ సభ్యులలో కూడా అధిక సంఖ్యాకులు తమ నాయకుని కొత్త వైఖరికి కలత పడుతున్నారు ఇదంతా ఎలా జరిగిందో వారు చెప్పలేక పోతున్నారు. ఈ మార్పు ప్రముఖ విదేశీయులు మేనెలలో కాశ్మీర్‌కు వచ్చినపుడు ఆకస్మాత్తుగా వుట్టుకు వచ్చింది కనుక పార్టీ కొత్త ఎన్నికలలో ఇదంతా తేలిపోతుందని వారు భావించారు. కాని ఎన్నికలు ఇప్పుడు వాయిదా పడ్డాయి

పార్టీ జనరల్ కౌన్సిల్ ఆగస్టు 29 వ తేదీన, కార్యవర్గం ఆగస్టు 29 న సమావేశం కాగలదని భావించబడుతున్నది. ఎవరు ఎవరి నాయకత్వానికి కట్టుబడివుండేది ఎవరు, ఎంత వరకు రాజకీయసిద్ధాంతాలకు కట్టుబడి వుండేది ఇప్పుడే నిర్ణయించడం కష్టం

వచ్చే పార్టీ సమావేశాలలో నాయకునివల్ల నూతన విధానంపట్ల విశ్వాస ప్రకటనకు ప్రయత్నాలు జరుగుతాయి.

ఇది యిలా వుండగా, నిన్న జాతీయ మహాసభ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఎన్నికల వాయిదాలకు పెద్ద వస్త్రాలు, జమ్ములో వరదలు కారణమని ప్రకటించారు.

ఈ విధంగా కాశ్మీర్ లోయ రాజకీయ పరిస్థితి సంక్షిప్తంగా వున్నది

### మౌలానా మసూదీ ప్రకటన

పార్లమెంటు సభ్యుడు, కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యదర్శి మౌలానా మహమ్మద్ సయీద్ మసూదీ నేడు చేసిన ప్రకటనలో షేక్ అబ్దుల్లా కాశ్మీర్ ఏకైక నాయకుడు కాదని, కాశ్మీర్ ప్రజలు, ముఖ్యంగా జాతీయ మహాసభవారు నాయకత్వం మార్పును గురించి ఆలోచిస్తున్నారని భారతీయులకు అభిప్రాయం కలిగించే వార్తలు ప్రకటించబడుతున్నందుకు నిరసన తెలిపారు.

షేక్ అబ్దుల్లా నాయకత్వాన్ని ఎవ్వరుకాని కాదనే ప్రశ్నే కాశ్మీర్‌లో లేదని ఆయన అన్నారు.

## లంక భారతీయులపై కొత్త విసుర్లు

### "సివిల్ డిఫెన్స్ కమిటీ" కరపత్రం

కొలంబో, ఆగస్టు 7—లంకకు భారతీయుల ప్రమాదాన్ని కేవల స్వాంతన వచనాలతో అరికట్టడానికి సాధ్యం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ 'సివ